నిలిచిన పంట్ల రాకపోకలు

నరసాపురం: ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాలతో గోదావరికి వరద భారీగా చేరడంతో నరసాపురం-సఖినేటిపల్లి మధ్య పంటు రాకపోకలను అధికారులు గురువారం నిలిపివేశారు. దీంతో గోదావరిపై రాకపోకలు సాగించే ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. గోదావరికి భారీగా వరద చేరడంతో ప్రయాణికుల రక్షణ దృష్ట్యా పంటు రాకపోకలను నిలిపివేయాలని ఉన్నతాధికారులు ఆదేశాలివ్వడంతో స్థానిక అధికారులు నిలిపివేశారు. పడవల్లో రాకపోకలు అడ్డుకునేందుకు స్థానిక మాధవాయిపాలెంలోని పంటురేవు వద్ద పోలీసులు పహారా కాశారు. వినాయక చవితి పండుగ నేపథ్యంలో పంటు ప్రయాణాన్ని నిలిపివేయడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గోదావరికి వరద ఉధృతి పెరిగిన నేపథ్యంలో తహశీల్దార్ టి.రాజరాజేశ్వరి పొన్నపల్లి ప్రాంతంలో గురువారం గట్టును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గోదావరి పరివాహక ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని, వేట వేటకు వెళ్లే మత్స్యకారులకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు.

ఉద్యమాల ముద్దుబిడ్డ

ఆర్‌ఎస్ ఇక లేరు

- భీమవరంలోని స్వగృహంలో కన్నుమూత
- భౌతికకాయాన్ని సందర్శించి నివాళు లర్పించిన పలువురు ప్రముఖులు, వైద్యులు, ప్రజాప్రతినిధులు, నేతలు, కార్యకర్తలు
- భీమవరం నుంచి పాలకొల్లు మీదుగా స్వగ్రామం చించినాడ వరకూ కొనసాగిన అంతిమ యాత్ర
- నేడు చించినాడలో అంత్యక్రియలు, సిపిఎం అగ్రనేతల రాక

నివాళులర్పిస్తున్న కుటుంబ సభ్యులు

నివాళులర్పిస్తున్న ప్రముఖులు

ప్రజాశక్తి - భీమవరం, భీమవరం రూరల్

ఉద్యమాల ముద్దుబిడ్డ.. పీడిత ప్రజల పక్షపాతి.. సిపిఎం సీనియర్ నేత.. మాజీ ఎంఎల్‌ఎ రుద్రరాజు సత్యనారాయణరాజు (ఆర్‌ఎస్) (97) గురువారం మధ్యాహ్నం తుది శ్వాస విడిచారు. కొన్ని రోజుల నుంచి అనారోగ్యానికి గురైన ఆర్‌ఎస్ భీమవరం ఎఎస్‌ఆర్ నగర్‌లోని ఇంట్లో కన్నుమూశారు. ఆర్‌ఎస్ కుమార్తెలు పొత్తూరి సుశీల, వేగేశ్న భరతమాత, అల్లుళ్లు వెంకట నరసింహరాజు, రామకృష్ణంరాజు, కృష్ణంరాజు కన్నీరుమున్నీరయ్యారు. ఆర్‌ఎస్ భౌతికకాయానికి కుటుంబ సభ్యులు, ఆర్‌ఎస్‌కు సేవలందించిన విజయ, బంధుమిత్రులు, స్నేహితులు, శ్రేయోభిలాషులు, సిపిఎం నేతలు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వివిధ రాజకీయ పక్షాల నేతలు, కార్యకర్తల సందర్శన నిమిత్తం ఆర్‌ఎస్ భౌతికకాయాన్ని సాయంత్రం ఆరు గంటల వరకూ అక్కడే ఉంచారు. ఆర్‌ఎస్ కుటుంబ సభ్యులు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మంతెన సీతారాం, జిల్లా కార్యదర్శి బి.బలరాం సిపిఎం జెండాను ఆర్‌ఎస్ భౌతికకాయంపై ఉంచి ఘనంగా నివాళులర్పించారు. సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బివి.రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, పూర్వపు రాష్ట్ర కార్యదర్శి పి.మధు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎంఎ.గపూర్, వై.వెంకటేశ్వరరావు, వి.ఉమామహేశ్వరరావు, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ సంతాపం ప్రకటించి ఆర్‌ఎస్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. సిపిఎం జిల్లా నాయకులు జెఎన్‌వి.గోపాలన్, కె.రాజారామ్మోహన్‌రాయ్, బి.వాసుదేవరావు, జుత్తిగ నరసింహమూర్తి, చింతకాయల బాబూరావు, డి.కళ్యాణి, కర్రి నాగేశ్వరరావు, ప్రజా సంఘాల నేతలు జక్కంశెట్టి సత్యనారాయణ, మామిడిశెట్టి రామాంజనేయులు, యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి బి.గోపీమూర్తి, జిల్లా అధ్యక్షులు పిఎస్.విజయరామరాజు, కలిపిండి సత్యనారాయణ ఆర్‌ఎస్ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. వివిధ రాజకీయ పార్టీల ప్రముఖులు, పట్టణ ప్రముఖులు, వైద్యులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు, సిపిఐ, టిడిపి, వైసిపి, జనసేన పార్టీల నేతలు ఆర్‌ఎస్ మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతియ వ్యక్తం చేశారు.

సహకార ఉద్యోగుల ఆందోళనుద్దేశించి మాట్లాడుతున్న ఆర్‌ఎస్ (ఫైల్‌ఫోటో)

సిపిఎం తెలంగాణా, ఎపి రాష్ట్ర కార్యదర్శులు తమ్మినేని వీరభద్రం, వి.శ్రీనివాసరావుతో ఆర్‌ఎస్ (ఫైల్‌ఫోటో)

నివాళుర్పిస్తున్న మంతెన సీతారాం, బలరాం, రవి, గోపాలన్, నేతలు

నివాళుర్పిస్తున్న మాజీ ఎంఎల్‌ఎ దిగుపాటి రాజగోపాల్

అంతిమయాత్రలో నివాళులర్పిస్తున్న ప్రజాసంఘాల నేతలు

ప్రముఖుల నివాళులు

ఆర్‌ఎస్ భౌతికకాయాన్ని మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు, అడ్వకేట్లు రవీంద్ర, పి.శ్రీనివాస్, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ సూర్యనారాయణరాజు, టిడిపి సీనియర్ నాయకులు, బొంబాయి స్వీట్స్ పొత్తూరి బాపిరాజు, రిటైర్డ్ జడ్జి మైలా రామ్మూర్తివర్మ, ప్రముఖ వైద్యులు శివశంకర్, వేగేశ్న వర్మ, డాక్టర్ మల్లికార్జునరావు, అల్లూరి సీతారామరాజు సాంస్కృతిక కేంద్రం కార్యదర్శి కలిదిండి గోపాలకృష్ణంరాజు, గాదిరాజు సుబ్బరాజు, స్వచ్ఛంద సేవా సంస్థ నేత ఇందుకూరి ప్రసాదరాజు సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

దోపిడీ లేని సమాజం కోసం పోరాడిన నేత ఆర్‌ఎస్
సిపిఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు

దోపిడీ లేని సమాజం కోసం ఆర్‌ఎస్ ఎంతో పోరాడారని సిపిఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు అన్నారు. ఆర్‌ఎస్ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం భీమారావు మాట్లాడుతూ శ్రమజీవుల అభ్యున్నతికి, అసమానతలు, దోపిడీ లేని సమసమాజ స్థాపనే లక్ష్యంగా కమ్యూనిస్టు ఆశయసాధనకు ఆర్‌ఎస్ తన జీవితాన్ని ధారబోశారన్నారు. ఉద్యమాలే ఊపిరిగా పోరాడటమే ఆయన జీవన గమనం సాగించిన్నారు. ఆయన వ్యక్తిత్వం, నిరాడంబరత అందరికీ ఆదర్శనీయమన్నారు. ఆర్‌ఎస్ మృతి కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటన్నారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెల్లబోయిన రంగారావు, రాష్ట్ర నాయకులు నెక్కంటి సుబ్బారావు, మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి సికిలే పుష్పకుమారి, సిపిఐ మండల కార్యదర్శి ఎం.సీతారాం ప్రసాద్ తదితరులు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.

చించినాడను ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దిన ఘనత ఆర్‌ఎస్‌దే
సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ.రవి

చించినాడ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దిన వ్యక్తి ఆర్‌ఎస్ అని సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ.రవి అన్నారు. ఆర్‌ఎస్ భౌతికకాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ ఆర్‌ఎస్ మృతి అత్యంత బాధాకరమన్నారు. ప్రజా ఉద్యమాలకు, కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటన్నారు. ముఖ్యంగా గిరిజనోద్యమంలో ఎంతో పాటుపడి గిరిజనుల హక్కులు, సమస్యల పరిష్కారానికి ఆర్‌ఎస్ చేసిన కృషి ఎనలేనిదని గుర్తు చేశారు. ప్రజాప్రతినిధిగా ఎలా పని చేయాలో చేసి చూపిన నేత ఆర్‌ఎస్ అన్నారు. ముఖ్యంగా చించినాడ గ్రామ సర్పంచిగా పని చేసిన సమయంలో గ్రామాభివృద్ధికి పాటుపడటంతోపాటు ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు శ్రమించారన్నారు.

ఘనంగా ఆర్‌ఎస్ అంతిమయాత్ర..

భీమవరం పట్టణంలో సిపిఎం ఆధ్వర్యంలో ఆర్‌ఎస్ అంతిమయాత్ర సాగింది. ఎఎస్‌ఆర్ నగర్‌లోని ఇంటి నుంచి ఆర్‌ఎస్ భౌతికకాయాన్ని ప్రత్యేక వాహనంపై ఉంచి యాత్ర నిర్వహించారు. ఆర్‌ఎస్ కుటుంబ సభ్యులతోపాటు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు, వివిధ రాజకీయ పక్షాల నేతలు, సిపిఎం, సిఐటియు, ఉద్యోగ ఉపాధ్యాయ, విద్యార్థి, మహిళా, ప్రజా సంఘాల నేతలు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు, కార్యకర్తలు, కార్మికులు యాత్రలో పాల్గొన్నారు. అడుగడుగునా ఆర్‌ఎస్ అందించిన సేవలను గుర్తు చేసుకుంటూ నినాదాలు చేశారు. ఎఎస్‌ఆర్ నగర్ నుంచి జువ్వలపాలెం రోడ్డు, అడ్డ వంతెన, నటరాజ్ థియేటర్ రోడ్డు, బొంబాయి స్వీట్స్ సెంటర్, అంబేద్కర్ సెంటర్, ప్రకాశంచౌక్, పోలీస్ బొమ్మ సెంటర్, అండర్ గ్రౌండ్ నుంచి మెంటేవారితోట సిపిఎం జిల్లా కార్యాలయం వరకు అంతిమయాత్ర సాగింది. అక్కడ ఆర్‌ఎస్ భౌతికకాయాన్ని కొద్దిసేపుయ నేతల సందర్శన నిమిత్తం ఉంచారు. అనంతరం ర్యాలీగా పాలకొల్లు సిపిఎం కార్యాలయానికి యాత్ర చేరుకుంది. అక్కడ కొద్దిసేపు ఉంచిన అనంతరం ఆర్‌ఎస్ స్వగ్రామమైన చించినాడ వరకూ గురువారం రాత్రి యాత్ర నిర్వహించారు. శుక్రవారం ఉదయం 9 గంటలకు అక్కడ అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

ఆర్‌ఎస్ మృతి పట్ల సిపిఎం జిల్లా కమిటీ సంతాపం..

ప్రజాశక్తి - భీమవరం

సిపిఎం ప్రముఖ సీనియర్ నేత, పూర్వ జిల్లా కార్యదర్శి, మాజీ ఎంఎల్‌ఎ రుద్రరాజు సత్యనారాయణరాజు (ఆర్‌ఎస్) మృతి పట్ల సిపిఎం పశ్చిమగోదావరి జిల్లా కమిటీ తీవ్ర సంతాపం తెలిపింది. ఈ మేరకు ఆ కమిటీ జిల్లా కార్యదర్శి బి.బలరాం ఒక ప్రకటన విడుదల చేశారు. ఆర్‌ఎస్ ఉమ్మడి కమ్యూనిస్టు ఉద్యమంలో, సిపిఎం ఏర్పడిన తర్వాత జిల్లాలో ఉద్యమ నిర్మాణంలో ముఖ్యపాత్ర పోషించారని పేర్కొన్నారు. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శిగా, ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్ర కమిటీ సభ్యులుగా బాధ్యతలు నిర్వహించారని తెలిపారు. రైతుసంఘం జిల్లా కార్యదర్శిగా, రాష్ట్ర సహాయ కార్యదర్శిగా, ఆల్‌ఇండియా కిసాన్ సభ జాతీయ కౌన్సిల్ సభ్యులుగా ఉద్యమ బాధ్యతలు నిర్వర్తించడంతోపాటు 1967-72 మధ్యకాలంలో నర్సాపురం ఎంఎల్‌ఎగా పని చేశారని పేర్కొన్నారు. రెండుసార్లు స్వల్ప తేడాతో ఓటమి చెందారని పేర్కొన్నారు. 1999లో నర్సాపురం ఎంపీ అభ్యర్థిగానూ పోటీ చేశారని తెలిపారు. జిల్లాలో కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంతోపాటు రైతు, కార్మిక ఉద్యమాల నిర్మాణంలో ముఖ్యపాత్ర పోషించారని పేర్కొన్నారు. చించినాడ గ్రామ సర్పంచిగా పని చేసి ఆ పంచాయతీని జిల్లాలోనే ఆదర్శంగా తీర్చిదిద్దారని కొనియాడారు. చించినాడ, కలగంపూడి, కాజ, వైవి లంక పేదల పోరాటాలకు సహచర నేత కేతా సూర్యారావుతో కలసి నాయకత్వం వహించారని తెలిపారు. భూస్వాములు, పెత్తందార్ల దౌర్జన్యాలు, దాడులు హత్యా రాజకీయాలకు వ్యతిరేకంగా జరిగిన చించినాడ పేదల పోరాటంలో ముఖ్యభూమిక పోషించారని గుర్తు చేశారు. చివరకు జైలు శిక్ష అనుభవించారని పేర్కొన్నారు. భూస్వాముల తప్పుడు కేసులతో యావజ్జీవ శిక్షకు గురై రాజమండ్రి జైలులో నిర్బంధించబడ్డారని తెలిపారు. ఆ తరువాత హైకోర్టు కేసును కొట్టివేసిందని పేర్కొన్నారు. భీమవరం డిఎన్‌ఆర్ కళాశాలలో విద్యార్థి ఉద్యమానికి నాయకత్వం వహించారని తెలిపారు. కాకలు తీరిన కమ్యూనిస్టు యోధుడు ఆర్‌ఎస్‌కు సిపిఎం జిల్లా కమిటీ ఘనంగా నివాళులు అర్పిస్తుందని, పేర్కొన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలుపుతుందని పేర్కొన్నారు. ఆయన ఆరోగ్యం పట్ల అత్యంత శ్రద్ధ తీసుకొని జీవిత చరమాంకంలో విశేష సేవలు, వైద్య సేవలందించిన కుటుంబ సభ్యులకు సిపిఎం జిల్లా కమిటీ కతజ్ఞతలు తెలిపింది. ఆర్‌ఎస్ స్వగ్రామమైన చించినాడలో శుక్రవారం ఉదయం 9 గంటలకు అంత్యక్రియలు నిర్వహించనున్నట్లు బలరాం తెలిపారు.

ఆర్‌ఎస్ భౌతికకాయానికి నివాళులర్పిస్తున్న కేతా సూర్యారావు, చించినాడ వాసులు



ఆర్‌ఎస్ భౌతికకాయాన్ని సందర్శించిన మాజీ మంత్రి చెరుకువాడ శ్రీరంగనాథరాజు

దేశ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

సర్వేపల్లి చిత్రపటానికి పూల మాల వేస్తున్న మంత్రి శ్రీనివాసవర్మ

ప్రజాశక్తి - భీమవరం టౌన్

దేశ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని కేంద్ర భారీ ఉక్కు పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ అన్నారు. గురువారం స్థానిక ఎస్ఆర్‌కెఆర్ ఇంజినీరింగ్ కళాశాల ఆడిటోరియంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో గురుపూజోత్సవాన్ని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అధ్యక్షత నిర్వహించారు. తొలుత మాజీ రాష్ట్రపతి డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస్‌వర్మ మాట్లాడుతూ ఉపాధ్యాయ దినోత్సవం రోజున ప్రతిఒక్కరూ తమ గురువులను సత్కరించాల్సిన అవసరం ఉందన్నారు. జాతి, దేశ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమన్నారు. విద్యార్థుల్లో చైతన్యాన్ని, అవసరమైతే దేశం కోసం ప్రాణాలను త్యాగం చేసేలా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలన్నారు. ప్రయివేటు విద్యాసంస్థల్లో విద్య తప్ప వేరే పరిజ్ఞానం లేకుండా చేస్తున్నారని, ఇది సరైనది కాదని అన్నారు. జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్యార్థుల ప్రగతికి మెట్లు అని అన్నారు. విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడంలోనే ఉపాధ్యాయులుగా మంచి గుర్తింపు పొందుతారన్నారు. జిల్లా ఎస్పి అద్నన్ నయీమ్ అస్మి మాట్లాడుతూ సుమారు 40, 50 మందితో తరగతిగది నిర్వహించడం ఉపాధ్యాయునికి చాలా కష్టమైనదన్నారు. విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దడంలో వారి పాత్ర ఘనమైందన్నారు. డిఇఒ జి.నాగమణి మాట్లాడుతూ విద్యార్థులను విజ్ఞానవంతులుగా తీర్చిదిద్దడానికి విద్యాశాఖ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. తొలుత వివిధ పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యారంగంలో విశేష కృషి చేసి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన వారికి పూలమాల వేసి, శాలువా కప్పి, సన్మానించారు. ఈ కార్యక్రమంలో డిఇఒ జి.నాగమణి, ఎస్ఎస్ఎ ఎపిసి పివై.శ్యాంసుందర్, భీమవరం, తణుకు డివైఇఒలు పి.నాగరాజు, డి.మురళీసత్యనారాయణ, మధ్యాహ్న భోజనం కోఆర్డినేటర్ కృష్ణారావు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆచంట: గురుపూజోత్సవం సందర్భంగా గురువారం భీమలాపురం జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యా కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కాకూరి సత్యనారాయణమూర్తి, విద్యా కమిటీ ఛైర్మన్ కౌరు త్రిమూర్తులు, వైస్ ఛైర్మన్ కళ్యాణి, సర్పంచి గుబ్బల మాధవరావు, చల్లా సుబ్బారాయుడు పాల్గొన్నారు.

ఘనంగా గురుపూజోత్సవ వేడుకలు

నరసాపురం : నరసాపురం అభ్యాస్ స్కూల్లో ఉపాధ్యాయుల దినోత్సవాన్ని నరసాపురం కాపు వనితా క్లబ్ ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా అభ్యాస్ స్కూల్ కరస్పాండెంట్ జగన్నాథ్ కిషోర్, ఆచంట శారద, జోస్యుల సూర్యకుమారి, సత్యనారాయణ, శ్రీనివాస్‌నును వనితా క్లబ్ సభ్యులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ సభ్యురాలు మాట్లాడారు. కార్యక్రమంలో అధ్యక్షురాలు పుప్పాల ఉమామహేశ్వరి, కార్యదర్శి బండి స్వర్ణలత, ఉపాధ్యక్షులు పుప్పాల ఉషాకమల పాల్గొన్నారు.

వీరవాసరం : ఉపాధ్యాయులకు సత్కారం

కాళ్ల: ఉపాధ్యాయులకు సత్కారం

ఉండి : మన జీవితంలో వెలుగులు నింపే వారే గురువులని లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు సత్తి బ్రహ్మారెడ్డి, ముదునూరి శివరామరాజు అన్నారు. శశి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, లయన్ బుద్ధరాజు సుబ్బరాజు సౌజన్యంతో సత్తి బ్రహ్మారెడ్డి అధ్యక్షతన గురుపూజోత్సవం నిర్వహించారు. భారతరత్న సర్వేపల్లి రాధాకృష్ణన్ పుట్టినరోజున గురుపూజోత్సవం నిర్వహించుకుంటామని ముఖ్య పరిపాలనాధికారి రుద్రరాజు నరసరాజు తెలిపారు. తమకు మార్గదర్శకులైన గురువుల వల్ల తాము ఉపాధ్యాయ వృత్తిని చేపట్టామని సన్మాన గ్రహీతలు విజ్జిరోతి వెంకటేశ్వరరావు, దువ్వూరి శ్రీవిద్య తెలిపారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని ముఖ్యఅతిథి ఖండాపు శ్రీనివాసరావు తెలిపారు. అనంతరం ఉండి హైస్కూల్‌లోని స్కూల్ అసిస్టెంట్ (ఇంగ్లీషు) ఉపాధ్యాయుడు విజ్జిరోతి వెంకటేశ్వరరావు, యండగండి రాయపేట మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల సెకండరీ గ్రేడ్ ప్రధాన ఉపాధ్యాయులు దువ్వూరి శ్రీవిద్యను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో బి.కేశవరావు, ఎస్.కాశీవిశ్వేశ్వరరావు, కె.మహంకాళి, బి.హరినాధరాజు పాల్గొన్నారు.

కాళ్ల : విద్యార్థుల భవిష్యత్తుకు ఉపాధ్యాయుల సేవలే కీలకమని ఎంఇఒ -1 ఎ.రవీంద్ర కొనియాడారు. ఏలూరుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కూచంపూడి భీమరాజు -చంద్రావతి మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సర్వేపల్లి రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉపాధ్యాయుల సేవలు ఆదర్శనీయమని ట్రస్ట్ ఛైర్మన్ కూచంపూడి రాధాకృష్ణ మూర్తి రాజు కొనియాడారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ప్రతి పాఠశాలలో ఆశీర్వాదాలు పొందినట్లు తెలిపారు. ట్రస్ట్ ద్వారా ఉత్తమ ఉపాధ్యాయులకు అవార్డులను, కాళ్ల మండల స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన దొడ్డనపూడి హైస్కూల్ ఉపాధ్యాయులు ఆర్.ధర్మరాజు, సీసలి మెయిన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వైవిస్.ప్రసాద్, కాళ్లకూరు ఎంపియుపి స్కూల్ ఉపాధ్యాయులు ఎ.పెద్దిరాజు, జువ్వలపాలెం మెయిన్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.వెంకట అప్పలనాయుడు, బొండాడపేట పాఠశాల పి.ప్రభుదాస్, జక్కరం పాఠశాల ఉపాధ్యాయుడు త్రినాధ్‌ను ఘనంగా సత్కరించారు. ఆకివీడు మండలం నుంచి కుప్పనపూడి యుపి ఉపాధ్యాయుడు ఎస్.రోశమ్మ, చినకాపవరం ఉపాధ్యాయిని బి.నాగమల్లేశ్వరి, ఆకివీడు ఉర్దూ ఉపాధ్యాయిని ఎండి.సబియా, కమవానిగూడెం పాఠశాల ఉపాధ్యాయుడు వై.సుభాకర్, ఆకివీడు బాయ్స్ హైస్కూల్ ఉపాధ్యాయులు వై.ఏడుకొండలును సత్కరించారు. కార్యక్రమంలో ఎస్ఐ శ్రీనివాస్, ఇన్‌ఛార్జి ఎంపిడిఒ ఎంఎస్.ప్రభాకర్, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు జివి.సత్యనారాయణరాజు, బొండాడపేట సర్పంచి గుడ్ల మధు, మాజీ సర్పంచి వెంకట సత్యనారాయణ, ఎస్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి సాగిరాజు సాయివర్మ, యుటిఎఫ్ జిల్లా కోశాధికారి పట్టాభి రామయ్య, యుటిఎఫ్ మండల అధ్యక్షులు స్వామి, కల్కిమూర్తి, బిఎన్ఎం.శ్రీనివాస్ పాల్గొన్నారు.

పెనుగొండ : ఉత్తమమైన వ్యక్తిగా రూపొందించడమే విద్య పరమార్థమని మండల విద్యాశాఖ అధికారులు-1, 2 సుధాకర్, రామకృష్ణ అన్నారు. ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా త్యాగరాజు కళ్యాణ మండపంలో సీనియర్ ఉపాధ్యాయులను సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తణుకు : సర్వేపల్లి రాధాకృష్ణన్ ఉపాధ్యాయులందరికీ మార్గదర్శకుడని ఎస్‌కెఎస్‌డి మహిళా కళాశాల ప్రిన్సిపల్, కెప్టెన్ యుఎల్.సుందరీబాయ్ అన్నారు. ఎస్‌కెఎస్‌డిలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా రాధాకృష్ణన్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సుందరీబాయ్ మాట్లాడారు. విలువలతో కూడిన విద్య అందజేసినప్పుడే మంచి పౌరులుగా సమాజానికి తీర్చబడతారని తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు. సాహితీ సామ్రాజ్యం ఆధ్వర్యంలో ఎస్‌సిఐఎం ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణం వద్ద సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని, ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాహితీ సామ్రాజ్యం అధ్యక్షులు తాడినాడ భాస్కరరావు, అధ్యాపకులు లంక శ్రీనివాసు మాట్లాడారు. అనంతరం అధ్యాపకులు లంక శ్రీనివాసు, అక్కరపు రాజ్‌కృష్ణను నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ గొల్లపల్లి ప్రభాకరరావు పాల్గొన్నారు.

వీరవాసరం : తమ జీవిత కాలమంతా ఉపాధ్యాయులను గౌరవించుకుంటామని మాజీ ఎంపిపి, ఎంపిపి వీరవల్లి చంద్రశేఖర్ దుర్గాభవాణీ దంపతులు తెలిపారు. గురుపూజోత్సవాన్ని పురస్కరించుకుని ఉత్తమ ఉపాధ్యాయులను గురువారం ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయుల సమక్షంలో ఘనంగా సత్కారించారు. ఎంఇఒ శ్రీమన్నారాయణ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పలు సమస్యలను ప్రస్తావించారు. ఉపాధ్యాయుల పోరాటానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఎంపిపి, మాజీ ఎంపిపి వీరవల్లి దుర్గాభవాణీ చంద్రశేఖర్ దంపతులు మద్దతు తెలిపారు. వీరవాసరం మండల ఉత్తమ ఉపాధ్యాయుడుగా వెస్ట్ కమతాలపల్లి పాఠశాల ఉపాధ్యాయుడు బివిఎస్. కృష్ణబాబు, ప్రాథమిక పాఠశాల స్థాయిలో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయిని కొల్లి శ్రేదేవిని, అలాగే కాంప్లెక్స్ స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. ఎంపిపి వీరవల్లి దుర్గాభవాణి చంద్రశేఖర్ దంపతులను ఉపాధ్యాయులు సత్కరించారు. కార్యక్రమంలో ఎంపిడిఒ విజయసారధి, వైస్‌ఎంపిపి అడ్డాల రాము, రామకృష్ణ పాల్గొన్నారు.

ఆకివీడు : ఉపాధ్యాయులే భావిభారత నిర్మాతలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. సర్వేపల్లి రాధాకష్ణ జయంతి లయన్స్ క్లబ్ హాల్లో క్లబ్ అధ్యక్షులు కంభంపాటి నరసింహ అధ్యక్షతన సభ జరిగింది. ఈ సభలో లయన్స్ అంతర్జాతీయ శాశ్వత ఆహ్వానిత ప్రత్యేక సభ్యులు ఎం.వి సూర్యనారాయణ రాజు, లయన్స్ క్లబ్ రాష్ట్ర ఛైర్మన్ చిలువూరి కష్ణంరాజులు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. అనంతరం ఉపాధ్యాయులను క్లబ్ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో ఆదర్శ క్లబ్ అధ్యక్షులు కాకర్ల రాజరాజేశ్వరి, అభయ క్లబ్ అధ్యక్షులు జక్కి అహ్మద్ పాల్గొన్నారు.

పాలకొల్లు : ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా యునైటెడ్ కాపు ఇంటర్నేషనల్ సర్వీస్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రముఖ డాక్టర్లు జక్కంపూడి సుభాషిణి, సంగినీడి జ్యోతి చేతులమీదుగా ఉపాధ్యాయులు మంచికంటి ఉమాదేవి, అందే విజయ దుర్గను సత్కరించారు. కార్యక్రమంలో గవర్నర్ పెనుమాక రామ్మోహన్‌రావు, అధ్యక్షులు జక్కంపూడి మదన్, కార్యదర్శి వేరుకొండ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

పిహెచ్‌సిలో డిఎంహెచ్‌ఒ తనిఖీ

ప్రజాశక్తి - కాళ్ల

కాళ్ల పిహెచ్‌సిని డిఎంహెచ్‌ఒ డి.మహేశ్వరరావు గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పిహెచ్‌సిలోని పలు రికార్డులను పరిశీలించారు. పిహెచ్‌సిలో రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన ఆరోగ్య కార్యక్రమాల రికార్డులను తనిఖీ చేశారు. పిహెచ్‌సిలో వైద్య సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఓపి, ఫీవర్ కేసుల గురించి వైద్యాధికారి సరాబు సునీల్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గర్భిణులతో మాట్లాడారు.

ప్రగతి పథంలో బ్యాంకు ఆఫ్ ఇండియా

చీఫ్ మేనేజర్ పిఎస్ఎన్ఆర్.బాబు

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

దేశ ఆర్థికాభివృద్ధికి గణనీయ కృషి చేసిన బ్యాంకు ఆఫ్ ఇండియా వ్యాపారాభివృద్ధిలో అగ్రగామిగా కొనసాగుతోందని గూడెం శాఖ చీఫ్ మేనేజర్ పిఎస్ఎన్ఆర్.బాబు తెలిపారు. ఈనెల ఏడో తేదీన బ్యాంకు 119వ వార్షికోత్సవం జరుగుతున్న నేపథ్యంలో ఆయన బ్యాంకు వ్యాపార వివరాలు ప్రకటించారు. ఖాతాదారుల శ్రేయస్సే ధ్యేయంగా బ్యాంకు ఆఫ్ ఇండియా పురోగమిస్తోందన్నారు. ప్రస్తుతం తమ బ్యాంకు రూ.13 లక్షల కోట్ల వ్యాపారంలో రూ.7.50 లక్షల కోట్లు డిపాజిట్లు, రూ.5.50 లక్షల కోట్ల రుణాలతో దేశంలోని ప్రభుత్వ బ్యాంకుల్లో 5వ స్థానంలో నిలిచిందన్నారు. గత జూన్ క్వార్టర్‌లో రూ.1,710 కోట్ల నికర లాభాలను ఆర్జించిందని తెలిపారు. బిఒఐ స్టాఫ్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టివి సూర్యనారాయణ మాట్లాడారు. కార్యక్రమంలో కోఆర్డినేషన్ కమిటీ నాయకులు ఎస్ఎస్.ప్రసాద్, యూనియన్ జాయింట్ సెక్రటరీ బి.విడుకొండలు పాల్గొన్నారు.

ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలి : డాక్టర్ సునీల్

కాళ్ల: వర్షాలు కురుస్తున్న దృష్ట్యా వాతావరణ మార్పుల నేపథ్యంలో ప్రతిఒక్కరూ ఆరోగ్య పరిరక్షణ పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని కాళ్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఎస్.సునీల్ పేర్కొన్నారు. మండలంలోని ప్రాత్తమెరక, పల్లిపాలెం, కలవపూడి, మోడి, ఎస్.బిఒనీకొండి గ్రామాల్లో ఆయన గురువారం పర్యటించారు. హెల్త్ సిబ్బంది చేసే డోర్ టు డోర్ సర్వే, ప్రథమచికిత్స కేంద్రాలను పర్యవేక్షించి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఫీవర్ సర్వే, శానిటేషన్, నీటి పరీక్షలను పరిశీలించారు. డాక్టర్ సునీల్ మాట్లాడుతూ ప్రజలు కాచి చల్లార్చిన నీటిని తాగాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఇంటి పరిసరాల్లో నీరు నిల్వలేకుండా చూసుకోవాలని, ఆహారం తీసుకునే ముందు చేతులు పరిశుభ్రంగా కడుక్కోవాలని తెలిపారు. అనుమానిత జ్వరం కేసులు ఉంటే వైద్య సిబ్బందికి తెలియపర్చి రక్త పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

వార్డుల్లో కమిషనర్ పర్యటన

ప్రజాశక్తి - నరసాపురం

మురుగు సమస్య తలెత్తకుండా ప్రతిరోజూ డ్రెయినేజీలను శుభ్రపర్చాలని మున్సిపల్ కమిషనర్ ఎం.అంజయ్య అన్నారు. గురువారం పలు వార్డుల పరిధిలో ప్రధాన డ్రెయినేజీలను కమిషనర్ అంజయ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మురుగునీరు లేకుండా చేయడం వల్ల దోమల సమస్య రాదని, ప్రజలు అంటూ రోగాల బారిన పడకుండా ఉంటారని తెలిపారు. అనంతరం సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు.

పెదమల్లంలో మొక్కలు నాటే కార్యక్రమం

ఆచంట: స్వచ్ఛమైన గాలి పరిశుభ్రమైన నీరు కావాలంటే మొక్కలు పెంచాలని భీమవరం దేవాదాయ ధర్మదాయ శాఖ తనిఖీఅధికారులు వి.వెంకటేశ్వరరావు అన్నారు. ఆచంట మండలం ఆచంట రామేశ్వర స్వామి, కొడమంచిలి సర్వేశ్వరస్వామి, పెదమల్లం మాచేనమ్మ పల్లాలమ్మ దేవస్థానాల పరిధిలో జిల్లా దేవాదాయ ధర్మదాయ శాఖ సహాయ కమిషనర్ ఆదేశాల మేరకు గురువారం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆలయాల సమీపంలో వచ్చిన చెట్ల వల్ల ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు ఆరోగ్యకరమన్నారు. మొక్కలతోనే మానవాళి మనుగడ ముడిపడి ఉందన్నారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి రామచంద్రకుమార్, సిబ్బంది పనసయ్య, తాతారావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రామారావు మృతి తీరనిలోటు

ఆచంట: టిడిపి ఆచంట మాజీ జెడ్‌పిటిసి బండి రామారావు మృతి పార్టీకి తీరని లోటు అని ఎంఎల్ఎ పితాని సత్యనారాయణ తనయుడు వెంకట్ అన్నారు. గురువారం ఆచంటలోని ఆయన స్వగృహంలో రామారావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐ, టిడిపిలో అంకితభావంతో పనిచేసి పార్టీ బలోపేతానికి పాటుపడిన వ్యక్తి రామారావు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు కేతా మీరయ్య, పట్టణ అధ్యక్షులు నెక్కంటి ప్రభాకర్, సీతారం, దొంగ నాగార్జున పాల్గొన్నారు.

మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

తాడేపల్లిగూడెం: పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను వాడాలని జనసేన యువనేత బొలిశెట్టి రాజేష్ పేర్కొన్నారు. గురువారం జ్యోతి ఎడ్యుకేషనల్ సొసైటీ వద్ద మట్టి విగ్రహాల పంపిణీలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మట్టి విగ్రహాలు వాడితే ప్రజల ఆరోగ్యాన్ని, పర్యావరణ పరిరక్షణను కాపాడుకోవచ్చన్నారు. జ్యోతి ఎడ్యుకేషనల్ సొసైటీ అధినేత దత్తు వెంకటేశ్వరరావు మాట్లాడారు. అనంతరం నర్సింగ్ విద్యార్థులు రాజేష్ చేతుల మీదుగా విగ్రహాలను పంపిణీ చేశారు.

వాసవిలో ఎంబిఎ మొదటి సంవత్సరం తరగతులు

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

వాసవి ఇంజినీరింగ్ కళాశాలలో 2024-25లో ఎంబిఎలో ప్రవేశం తీసుకున్న విద్యార్థులకు మొదటి సంవత్సరం తరగతులను గురువారం ప్రారంభించారు. కళాశాలలో గురువారం ఉదయం నిర్వహించిన తరగతుల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న కళాశాల పాలకవర్గ అధ్యక్ష కార్యదర్శులు గ్రంధి సత్యనారాయణ, చలంచర్ల సుబ్బారావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు నిర్దేశిత లక్ష్యంతో చదువుకుంటే మంచి భవిష్యత్తు సాధించడం పెద్ద కష్టమేమీ కాదన్నారు. కళాశాల పాలకవర్గ కోశాధికారి బాల కాశయ్య, సంయుక్త కార్యదర్శి పాతూరి వెంకటేశ్వరరావు, టెక్నికల్ డైరెక్టర్ చక్కా అప్పారావు, ప్రిన్సిపల్ డాక్టర్ రత్నాకరరావు మాట్లాడారు. అనంతరం అకడమిక్ సెమిస్టర్ పరీక్ష ఫలితాల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నగదు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, నూతనంగా జాయిన్ అయిన విద్యార్థులు పాల్గొన్నారు.

పేదలను ఆదుకోండి : సిపిఎం

ఆకివీడు: తుపాను, భారీ వర్షాల కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయారని, వారిని ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం మండల సమావేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు పార్టీ మండల కమిటీ సమావేశం గురువారం సాయంత్రం సీనియర్ నాయకులు సందక ఉదయకుమారి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పార్టీ మండల కార్యదర్శి తవిటినాయుడు మాట్లాడారు. తుపాను కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా అనేక చోట్ల భారీగా వరదలతో ప్రజలు నిరాశ్రయులయ్యారన్నారు. దీంతో రైతులు, కౌలు రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. ఆక్వాకు కూడా తీవ్ర నష్టం ఏర్పడిందన్నారు. జిల్లా యంత్రాంగం తక్షణం స్పందించి రైతులకు, పేదలకు సహాయ సహకారాలు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమావేశంలో పెంకి అప్పారావు, డోకల.లక్ష్మి, బివి వర్మ, బొడ్డుపల్లి.రాంబాబు, సందక.సూరిబాబు, దొడ్డి.పద్మ, ఎర్ర కృష్ణవేణి పాల్గొన్నారు.

పౌష్టికాహారంతో ఆరోగ్యం

గణపవరం: పిప్పర అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం పోషకాహార మాసోత్సవం నిర్వహించారు ఈ సందర్భంగా పిప్పర సెక్టార్ సూపర్‌వైజర్ దుర్గాభవాని మాట్లాడుతూ గర్భిణులు, బాలింతలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. పౌష్టికాహారం తీసుకోవడం వల్ల ఆరోగ్యం మెరుగు పడుతుందన్నారు. అనంతరం సర్వేపల్లి రాధాకృష్ణ జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో పిప్పర పిహెచ్‌సి ఎంపిహెచ్‌ఒ వెంకటేశ్వర్లు, పిఎస్ఎన్.అన్నకుమారి పాల్గొన్నారు.

పరీక్షలు చేశాకే మందులివ్వండి : సిపిఎం

ప్రజాశక్తి - వీరవాసరం

విషజ్వరాలు విజృంభిస్తున్న నేపథ్యంలో వైద్యాధికారులు అనారోగ్యానికి గురైన వారికి పరీక్షలు నిర్వహించి వ్యాధి బట్టి మందులివ్వాలని సిపిఎం బృందం డిమాండ్ చేసింది. గురువారం మండలంలోని వీరవాసరం, పెర్కిపాలెం, వీరవల్లిపాలెం, బిజిపాలెం, దూసనపూడి, బొబ్బనపల్లి, మత్స్యపురి, వడ్డిగూడెం గ్రామాల్లో ఈ బృందం పర్యటించి విషజ్వరాలపై ఆరా తీసింది. ఈ సందర్భంగా జిల్లా నాయకులు జుత్తిగ నరసింహమూర్తి మాట్లాడుతూ వాతావరణ మార్పులతో అనేక రుగ్మతల బారినపడి బాధపడుతున్న వారిని బృందం గుర్తించిందన్నారు. వైద్య సిబ్బంది గ్రామాల్లో పర్యటించి అత్యవసర వైద్యసేవలందించాలన్నారు. వ్యాధుల తీవ్రత ఉన్న గ్రామాల్లో వైద్యశిబిరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఇప్పటికే నవుడూరులోని రెండు ప్రయివేటు ఆసుపత్రులు రోగులతో నిండిపోయాయన్నారు. మెరుగైన వైద్యం కోసం భీమవరం, పాలకొల్లు, తణుకు పట్టణాలకు పరుగులు తీస్తున్నారన్నారు. వీరవాసరం వెలమపేటలోని అనేక ప్రాంతాల్లో మురుగునీరు పేరుకుపోయిందన్నారు. ఆక్వా చెరువుల వల్ల తాగునీరు కలుషితమవుతోందని, భూగర్భ జలాలు కూడా కలుషితమవ్వడంతో ఆర్ఒ వాటర్ ప్లాంట్లు కూడా స్వచ్ఛమైన నీరు ఇవ్వడం లేదన్నారు. తక్షణం ప్రజల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. బృందంలో పాలా కోటేశ్వరరావు, రెడ్డి రామారావు, శ్యాంబాబు, శీతన్న ఉన్నారు.

ఆర్ఎస్ మరణం తీరనిలోటు

సంతాప సభల్లో సిపిఎం నేతలు

ప్రజాశక్తి - పాలకొల్లు

జిల్లా కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాత రుద్రరాజు సత్యనారాయణ రాజు (ఆర్ఎస్) మరణం ఉద్యమానికి తీరని లోటు అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పివి.ప్రతాప్ అన్నారు. ఆర్ఎస్ సంతాప సభ స్థానిక మహిళా భవన్‌లో గురువారం జరిగింది. ఈ సభలో ప్రతాప్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచి అనేక పోరాటాలు నిర్వహించారని, కార్మిక సంఘాలు నిర్మాణం, ఉద్యమాలు నిర్వహించి పోరాటాల్లో స్వయంగా పాల్గొన్నారన్నారు. ఆయన మృతి జిల్లా పార్టీకి తీరని లోటు అన్నారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సిపిఎం పట్టణ కార్యదర్శి జవ్వాది శ్రీనివాసరావు, దక్షిణామూర్తి, బాతిరెడ్డి జార్జి, సూరినీడు వెంకటేశ్వరరావు, దేవ సుధాకర్, చల్లా సోమేశ్వరరావు, డి.రోజామణి కొండ, జల్లి రాము పాల్గొన్నారు.

ఆర్ఎస్ మృతి కార్మిక, రైస్ మిల్, రైతు ఉద్యమానికి తీరని లోటని మాజీ ఎంఎల్ఎ దిగుపాటి రాజగోపాల్ చెప్పారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ ఆయన మృతి జిల్లా సిపిఎంకు తీరని లోటని పేర్కొన్నారు. పీడిత ప్రజల కోసం అంకిత భావంతో కృషి చేసిన యోధుడని పేర్కొన్నారు.

ఆచంట: కార్మికోద్యమ నేత, నర్సాపురం మాజీ శాసన సభ్యులు రుద్రరాజు సత్యన్నారాయణ రాజు (ఆర్ఎస్) మరణం జిల్లా వామపక్ష, ప్రజాతంత్ర, కార్మికోద్యమాలకు తీరనిలోటు అని సిపిఎం మండల కమిటీ గురువారం ప్రకటనలో తెలిపింది. ఆర్ఎస్ ఆయన ఆశయ స్ఫూర్తితో సిపిఎం పార్టీ శ్రేణులు నిరంతరం ప్రజా ఉద్యమాలను విస్తృతం చేస్తామని తెలిపింది. సంతాపం తెలిపిన వారిలో సిపిఎం మండల కమిటీ సభ్యులు ఎస్‌విఎన్.శర్మ, పి.మోహన్‌రావు, సిర్రా నరసింహమూర్తి, కుసుమ జయరాజు, రంగారావు, మచ్చ సుబ్బారావు, సీనియర్ నాయకులు తలుపూరి బుల్లబ్బాయి, తోటపల్లి సత్యనారాయణ, చదలవాడ చంటిబాబు, బండి రంగారావు, బద్దా ప్రసాద్, సిర్రా విఘ్నేశ్వరుడు ఉన్నారు.

ఆకివీడు : కమ్యూనిస్టు పార్టీ ఉద్యమ నిర్మాణంలో ఒకరైన రుద్దరాజు సత్యనారాయణ (ఆర్ఎస్) ముఖ్య భూమిక పోషించారని, ఆయన మరణం తీరని లోటు అని సిపిఎం పట్టణ కార్యదర్శి కె.తవిటినాయుడు అన్నారు. గురువారం సాయంత్రం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా రైతాంగ, కార్మిక, ఉద్యోగుల సమస్యలపై అనేక పోరాటాలు నిర్వహించి ప్రజలను సంఘటితం చేయడంలో ఆర్ఎస్ ఎనలేని పోరాటం చేశారన్నారు. నరసాపురం ఎంఎల్ఎగా ప్రజలకు ఎన్నో సేవలందించారని తెలిపారు. ఆయన ఆశయాలను పార్టీ కార్యకర్తలందరం ముందుకు తీసుకెళ్తామన్నారు. పెంకి అప్పారావు, డోకల లక్ష్మి, సందక.ఉదయ కుమారి, బొడ్డుపల్లి రాంబాబు, గోపిశెట్టి రాంబాబు, సందక.సూరిబాబు, దొడ్డి పద్మ, ఎర్ర కృష్ణవేణి, బైరి మాణిక్యం, గులిపిల్లి అచ్చియమ్మ, ప్రసాద్, కిరణ్, ధనలక్ష్మి, సావిత్రి నివాళులర్పించారు.

తణుకు : కమ్యూనిస్ట్ ఉద్యమ నిర్మాతల్లో ఒకరు రుద్రరాజు సత్యనారాయణరాజు (ఆర్ఎస్) మృతికి సిపిఎం పట్టణ కమిటీ నివాళులర్పించింది. స్థానిక అమరవీరుల భవనం

తణుకు: ఆర్ఎస్ చిత్రపటానికి నివాళు లర్పిస్తున్న సిపిఎం నేతలు

వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పివి ప్రతాప్ మాట్లాడుతూ ఆర్ఎస్ విద్యార్థి దశ నుండే రాజకీయాల్లో పాల్గొన్నారన్నారు. భూస్వామ్య విధానానికి వ్యతిరేకంగా జిల్లాలో అనేక ఉద్యమాలు నిర్వహించారన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు గుబ్బల గోపి, పిడి మూర్తి, పిఎల్ నర్సింహారావు, ఆకుల శేషుబాబు, ఎం.రమేష్, రామకృష్ణ, ప్రసాద్, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.

గణపవరం : సిపిఎం రాష్ట్ర నాయకులు, మాజీ ఎంఎల్ఎ ఆర్ఎస్ మరణం సిపిఎం పార్టీకి తీరనిలోటు అని సిపిఎం మండల కమిటీ గురువారం ఒక ప్రకటనలో తెలిపింది. ఆర్ఎస్ జీవితాన్ని పేద ప్రజల కోసం ధారపోసిన మహోన్నత వ్యక్తి అని సిపిఎం మండల కార్యదర్శి పి.నరసింహమూర్తి తెలిపారు. ఆయన మృతికి మండల కమిటీ సభ్యులు ఎం.పెంటారావు, చిన్నం చిన నాగేశ్వరరావు, జి.శ్రీను, ఎస్.సంజీవరావు, ఎన్.రామకృష్ణ, పి.గోవింద్, అంగన్వాడీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సంతాపం తెలిపారు.

పెనుమంట్ర : ఆర్ఎస్ మరణం పార్టీకి, బడుగులకు తీరని లోటని పలువురు పార్టీ నాయకులు అన్నారు. ఆర్ఎస్ అందరి హృదయాల్లో నిలిచి ఉంటారని సిపిఎం జిల్లా కార్యదర్శి కార్యవర్గ కార్యదర్శి కేతా గోపాలన్, నాయకులు ఆకుల హరేరామ్, కె.సుబ్బరాజు, సిఐటియు మండల నేత కోడి ప్రసాద్ ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు.

పాలకొల్లు : పాలకొల్లు సిపిఎం కార్యాలయం వద్ద ఆర్ఎస్ బ్యానర్ పెట్టి సిపిఎం, ఐద్వా, యుటిఎఫ్ నేతలు ఘనంగా జోహార్లు అర్పించారు. ఆయన ఆశయాలు సాధనకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఆయన భౌతికకాయాన్ని సందర్శించేందుకు గీత అన్నపూర్ణ థియేటర్ వద్దకు ఊరేగింపుగా వెళ్లారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కవురు పెద్దిరాజు, ఐద్వా జిల్లా కార్యదర్శి పొగాకు పూర్ణ, మండల సిపిఎం కార్యదర్శి జవ్వాది శ్రీనివాస్,ముచ్చర్ల త్రిమూర్తులు, వి.గాంధీ, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎకెవి రామభద్రం, పోలిశెట్టి క్రాంతి కుమార్ పాల్గొన్నారు.

KANAKADURGA FINAN CE LIMITED

(RBI ద్వారా గుర్తింపు పొందినది)

బ్రాంచిఆఫీస్: -1st ఫ్లోర్, జెడ్‌ల్యాబ్స్ ఎదురు, ఆర్ఆర్‌పేట, ఏలూరు.
- ఏలూరురోడ్డు, లక్ష్మీథియేటర్ ఎదురు, జంగారెడ్డి గూడెం.
-1st ఫ్లోర్, సుబ్బారావుపేట,కమల హాస్పిటల్స్ ఎదురు, తాడేపల్లిగూడెం
-1st ఫ్లోర్, వెంకన్నప్లాజా, కప్పల వెంకన్న సెంటర్, వేల్పూరు రోడ్డు, తణుకు.
-1st ఫ్లోర్, కన్నపురం రోడ్డు, వాసవి కన్యకా పరమేశ్వరి గుడి పక్కన, కొయ్యలగూడెం.
-1st ఫ్లోర్, బస్టాండ్ ఎదురు, దేవరపల్లి
- గ్రౌండ్‌ఫ్లోర్,అక్షరానంద స్కూల్ ఎదురు, ధర్మాజీగూడెం-534462, ఏలూరు జిల్లా.
- 16-225, ఫస్ట్‌ఫ్లోర్, పాతబస్టాండ్ దగ్గర, జివిమాల్ సూపర్ మార్కెట్, మెయిన్‌రోడ్డు, చింతలపూడి. ఫోన్ :9492934845. -DRNO :10-11-5/2 , 1 st Floor, Ganesh Chowk Center , Near Ravindra bharathi school, NIDADHAVOLU

బంగారు వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 25-09-2024 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 2078.72 గ్రాముల వస్తువులు కుదువపెట్టిన పాత బంగారం నగలు #238-4-11, Subbammadevi High School Road, , Opp.Zed Labs, R.R.Peta, Eluru- 534 002. నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించు కోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిస్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంటే తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.

ఆథరైజ్డ్ ఆఫీస్

KANAKADURGA FINANCE LIMITED
#238-4-11,Subbammadevi High School Road,
Opp.Zed Labs,R.R.Peta, Eluru-534 002.
Contact person, area manager,
p.hemanth kumar-80746-56196

పశ్చిమ దాతలకు పుట్టినిల్లు : కలెక్టర్

ప్రజాశక్తి - నరసాపురం

పచ్చని పశ్చిమగోదావరి జిల్లా దాతలకు పుట్టినిల్లు అని జిల్లా కలెక్టర్ సిహెచ్.నాగరాణి అన్నారు. గురువారం స్థానిక తెలగ కళ్యాణ మండపం నుంచి విజయవాడ వరద బాధితులకు ఎంఎల్ఎ నియోజవర్గం తరపున ఏర్పాటు చేసిన బియ్యం, నిత్యావసర సరుకులు, బిస్కెట్లు, వాటర్ ప్యాకెట్లు, పాల ప్యాకెట్లను 5 వేల కుటుంబాలకు సరిపడా సామగ్రిని విజయవాడకు తరలించే 14 వాహనాలను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, నరసాపురం ఎంఎల్ఎ బొమ్మిడి నాయకర్ సంయుక్తంగా జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాలకు బుడమేరు గండిపడి నాలుగు రోజులుగా జలదిగ్భంధంలో చిక్కుకున్న విజయవాడ వాసులకు ఎంఎల్ఎ బొమ్మిడి నాయకర్ పర్యవేక్షణలో అందిస్తున్న సేవలు అభినందనీయమన్నారు. 15 టన్నుల బియ్యం, మూడు టన్నుల నిత్యావసర సరుకులు, మూడు టన్నుల పండ్లు, కూరగాయలు, 25 వేల మినరల్ వాటర్ బాటిల్స్, ఐదు లీటర్ల మినరల్ వాటర్ బాటిల్స్ 500, పాల ప్యాకెట్లు ఏడు వేలు, బ్రెడ్లు ఆరువేలు, దుప్పట్లు, తదితర సామగ్రిని 14 వాహనాల్లో విజయవాడ వరద బాధితులకు పంపించినట్లు తెలిపారు. వరదల్లో చిక్కుకున్న వారికి ఆపన్నహస్తం అందించాలన్నారు. నిల్వ ఉండే ఆహార పదార్థాలను పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకున్నామని, బాధితులను ఆదుకోవడంలో ప్రతిఒక్కరూ సామాజిక బాధ్యతగా ముందుకు రావాలని కలెక్టర్ కోరారు. ఎంఎల్ఎ బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ వరద బాధితుల కోసం ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోనే మాకాం వేసి, సహాయక చర్యలు దగ్గర ఉండి పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌డిఒ ఎం.అచ్యుత అంబరీష్, తహశీల్దార్ తలారి శ్రీరాజరాజేశ్వరి, డిప్యూటీ తహశీల్దార్ బి.సీతారత్నం, టిడిపి నరసాపురం ఇన్‌ఛార్జి పొత్తూరి రామరాజు పాల్గొన్నారు.జయవాడ వరద బాధితుల కోసం సీతారాంపురం స్వర్ణాంధ్ర ఇంజినీరింగ్ కాలేజీ యాజమాన్యం ఆధ్వర్యంలో 5 వేల భోజనం ప్యాకెట్లు, బిస్కెట్లు, వాటర్ బాటిల్స్ పంపించారు. ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సహకారంతో ప్యాకింగ్ చేశారు. ఈ సందర్భంగా తహశీల్దార్ రాజరాజేశ్వరి మాట్లాడుతూ కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరూ వరద బాధితులను ఆదుకునేందుకు ముందుకొచ్చిన వారికి రెవెన్యూ డిపార్ట్మెంట్ పరంగా సహకారం ఉంటుందన్నారు. స్వర్ణాంధ్ర కాలేజీ బోర్డు మెంబర్ పులపర్తి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కష్ట సమయంలో వరద బాధితులకు ప్రతి ఒక్కరూ బాసటగా నిలవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్వర్ణాంధ్ర కాలేజ్ చైర్మన్ సత్యనారాయణ, బాబు, శ్రీహరి, వెంకటేశ్వరరావు, ఎన్ఎస్ఎస్ మాణిక్యాలరావు పాల్గొన్నారు.

ఉండి : ఆపదలో ఉన్నవారికి చేయూతనివ్వడం కనీస ధర్మమని ఎన్ఆర్‌పి అగ్రహారం జై భీమ్ యూత్ సభ్యులు అన్నారు. విజయవాడలోని వరద బాధితులు వెయ్యి మందికి సరిపడా పాలు, బ్రెడ్లు పండ్లు పంపిణీ చేశారు.

తణుకు రూరల్ : వరదలతో నష్టపోయిన విజయవాడ వాసులను ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని టిడిపి పట్టణ అధ్యకులు కలగర వెంకటకృష్ణ అన్నారు. తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఆదేశాల మేరకు సివిల్ సప్లై గోడౌన్ నుంచి 25 కేజీల చొప్పున ప్యాకింగ్ చేసిన 10 వేల బియ్యం బస్తాలను గురువారం విజయవాడ తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి బాధిత కుటుంబానికి 25 కేజీల బియ్యం బస్తా అందజేయనున్నట్లు తెలిపారు.

భార్యను హత్యచేసి.. భర్త ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి - ఉండి

భార్యను హత్యచేసి భర్త ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన బుధవారం రాత్రి ఉండి మండలం కలిగొట్ల గ్రామంలో చోటుచేసుకుంది. దీనికి సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. ఉండి గోరింతోటకు చెందిన గొల్ల చిరంజీవికి కలిగొట్ల గ్రామానికి చెందిన సత్యవతి (36)తో 15 సంవత్సరాల క్రితం వివాహం జరిగింది. చిరంజీవి జీవనోపాధి నిమిత్తం కత్తర్ వెళ్లి కొంతకాలం పనిచేసి, తర్వాత స్వగ్రామం వచ్చి ఆటోడ్రైవర్‌గా స్థిరపడ్డాడు. గత కొంతకాలం నుంచి భార్య సత్యవతిపై చిరంజీవికి అనుమానం పెరగడంతో వారిద్దరి మధ్య తరచూ గొడవలు జరుగుతున్నాయి. రోజూ మాదిరిగానే బుధవారం రాత్రి 8 గంటల సమయంలో భార్యాభర్తలకు గొడవ జరగడంతో భార్య సత్యవతి అదే ఊరిలో ఉంటున్న తన తల్లి భూపతి అవ్వమ్మ ఇంటికి వెళ్లిపోయింది. అవ్వమ్మ తన కుమార్తె సత్యవతికి నచ్చజెప్పి వెంటనే సత్యవతిని భర్త వద్దకు పంపించింది. గురువారం తెల్లవారుజామున భీమవరం ప్రభుత్వాసుపత్రి నుంచి అవ్వమ్మ కుమారునికి ఫోన్

వచ్చింది. తన బావ చిరంజీవి ఎలుకల మందు తాగి చికిత్స నిమిత్తం ఆసుపత్రిలో చేరాడని చెప్పగా కంగారుపడిన అవ్వమ్మ కుమార్తె ఇంటికి వెళ్లగా తన కుమార్తె సత్యవతి విగతజీవిగా పడి ఉండడం చూసి బోరున విలపించింది. సత్యవతికి ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారుడు ఏడో తరగతి, చిన్న కుమారుడు మూడో తరగతి చదువుతున్నాడు. తల్లి మృతితో వారు అనాథలయ్యారు. దీంతో కలిగొట్లలో విషాదఛాయలు అలముకున్నాయి. సత్యవతి గత ప్రభుత్వంలో వాలంటీర్‌గా పనిచేసిందని, తన కుమార్తెపై అనుమానంతోనే అల్లుడు చిరంజీవి బుధవారం రాత్రి దిండుతో నొక్కి ఊపిరాడకుండా చేసి చంపేశాడని పోలీసులకు గురువారం తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తుఉండి ఎస్ఐ మహమ్మద్ నసీరుల్లా చేస్తున్నట్లు తెలిపారు. ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన చిరంజీవి పరిస్థితి నిలకడగా ఉందని పోలీసులు తెలిపారు.

మహారాజశ్రీ కొవ్వూరు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

O.S.No.241 / 2016

Between:

1. శ్రీ గోకవరపు నాగేశ్వరరావు ...వాది

మరియు

1. శ్రీ మాదాల వెంకటేశ్వరరావు (డైడ్) ...ప్రతివాద్లు

టు.

3 & 4 ప్రతివాద్లు:

3. శ్రీ మాదాల ప్రవీణ్, తండ్రి లేటు వెంకటేశ్వరరావు,
4. శ్రీ మాదాల చిట్టిబాబు, తండ్రి లేటు వెంకటేశ్వరరావు, నివాసం డోర్ నెం.2-54, యర్రగుంటవల్లి గ్రామం, చింతలపూడి మండలం, ఏలూరు జిల్లా.

పై నెంబరు ప్రోనోటు దావాలో 3 & 4 ప్రతివాదులు అయిన మీకు ఎన్నిమార్లు దావా సమన్లు పంపిచుచున్నప్పటికి వాటిని మీరు తీసుకొనకుండా ఉద్దేశ్యపూర్వకంగా నిలువరించుచున్నారు. కావున, మీరు ది. **26-09-2024**వ తేదీ, ఉ.**10-30** ని॥లకు పై కోర్టు వారి సమక్షమున స్వయంగా గాని, లేదా వకీలు ద్వారా గాని, హాజరు అయి, మీకు అక్షేపణలు ఏమైనా వున్నచో తెలియపరచుకొనగలరు. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

ఎన్.సూర్యనారాయణ
అడ్వకేటు, కొవ్వూరు
కొవ్వూరు
04-09-2024

వేలం ప్రకటన

మహారాజశ్రీ నరసాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

E.P. No. 17/2023 in O.S. No. 79/2016

Between:

DHR: Vissa Venkatesh, S/o. Narasimha Rao, Narsapur

Vs

JDR: Guttula Nagamani, W/o. Yedukondala Visweswara Rao, Mogaltur

పై నెంబరు E.P. గ్రంధములో DHR కు రావలసిన డిక్రీ బాకీ నిమిత్తము JDR తాలూకు E.P. షెడ్యూలు ఆస్తిని వేలం వేయు నిమిత్తము **ది. 23-9-2024 సం॥ ఉదయం 10.30 గంటలకు** పై కోర్టు వారి ఎదుట పై సమయం లగాయితు పై కోర్టు వారి ఎదుట JDR తాలూకు షెడ్యూలు ఆస్తి వేలం వేయబడును. గాన, వేలం పాటలో పాల్గొనువారు పాల్గొని పాట పాడుకోవలసినదిగా యావన్మందికి తెలియపర్చడమైనది.

Schedule: West Godavari District, Mogaltur Mandalam, Mogaltur Village, Mogaltur Grama Panchayat area Zeroyiti Dry in R.S. No. 789/16 in an extent of Ac. 0.16 1/2 cents situated towards the south of Ac. 0.33 cents which is in the possession of the execution out of full extent of Ac. 0.66 cents within the following boundaries.

EAST: Panchayat cement Road. **SOUTH:** Land of Puchakayala Raju and others in this R.S. No. **WEST:** Land of Tayi Srirama Murthy Nayudu and his sons, **NORTH:** Land of Chippala Satyanarayanamma, which was sold by me on today within this R.S. No. యావత్తు యీజుమెంటు హక్కులతో సహా.

Amin Value: Rs. 13,20,000/-
DHR Value: Rs. 10,00,000/-

నరసాపురం
05-9-2024
N.JNANANAND
Advocate, Narsapur

మహారాజశ్రీ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) తాడేపల్లిగూడెం వారి కోర్టులో

E.P. 38/2022 in O.S. 298/2015

Between:

సత్తి లక్ష్మీదేవి ...DHR

AND

ఆకుమర్తి పాప, వగైరా ...JDRs

ప్రకటన

పై నెంబరు E.P. గ్రంధములో JDRs అయిన 1. ఆకుమర్తి పాప, W/o. మండులు, హిందు, స్త్రీ, వయస్సు 39 సం॥లు, డో.నెం. 14-17-37/1, వార్డు నెం. 24, యాగర్లపల్లి, తాడేపల్లిగూడెం, ప॥గో॥జిల్లా. 2. ఆకుమర్తి మండులు, S/o. కొర్లపాటి, హిందు, పురుషుడు, వయస్సు 41 సం॥లు, డో.నెం. 14-17-37/1, వార్డు నెం.24, యాగర్లపల్లి, తాడేపల్లిగూడెం, ప॥గో॥జిల్లా అను మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసులు పంపించినను మీరు తీసుకొనక తప్పించుకుని తిరుగుతూ కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీకోర్టు వారు Substitute Service ద్వారా మీకు Sale నోటీసులు జారీ చేయవలసినదిగా ఆర్డరు యిచ్చియున్నారు. సదరు పై నెంబరు E.P. గ్రంధము **ది. 17-9-2024వ తేదీన వాయిదా అయివున్నది.** సదరు తేదీన మీరు కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆస్తిని ఎందుకు వేలము వేయకూడదు అన్న విషయముపై మీ ఆక్షేపణలను తెలియజేయవలెను. లేనిచో మీ పరోక్షమున తీర్మానము చేయబడునని యిందు మూలముగా తెలియజేయడమైనది.

తాడూరి లీలామాధవ్
అడ్వకేట్, తాడేపల్లిగూడెం
తాడేపల్లిగూడెం
04-9-24
సెల్:9440852182

దావా సమను

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్), ఏలూరు, ప॥గో॥జిల్లా వారి కోర్టులో

ఎఫ్.డి.పి. నెం. 4/2024 ఇన్ ఒ.యస్. నెం. 275/2016

బిట్వీన్:

దిరిశాల సుబ్బారావు **-పిటీషనర్/ వాది**

మరియు

దిరిశాల అప్పారావు మరియు ఇద్దరు (2) **-రెస్పాండెంట్స్/ ప్రతివాదులు**

2వ రెస్పాండెంట్/ 2వ ప్రతివాది:

గాదిరాజు విజయ నరసింహారావు, తండ్రి: సూరిబాబు, డోరు నెం. రాజుల కాలనీ, శనివారపుపేట, ఏలూరు మండలం, ఏలూరు, ప॥గో॥జిల్లా.

పై నెంబరు గల దావాలో 2వ రెస్పాండెంట్/ 2వ ప్రతివాది హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు పై నెంబరు దావాను ది. 25-09-2024 కు వాయిదా వేసినారు. కాబట్టి 2వ రెస్పాండెంట్/ 2వ ప్రతివాది పై నెంబరు దావాలో **25-09-2024వ తేదీన ఉదయం 10.30 ని॥లకు** స్వయంగా గాని, న్యాయవాది ద్వారా గాని శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు కావలెను. అట్లు హాజరు కానిచో 2వ రెస్పాండెంట్/ 2వ ప్రతివాది పరోక్షమందు పై నెంబరు గల దావాను శ్రీ కోర్టు వారు తీర్మానిచెందరు అని తెలపడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు)

శ్రీ శేశెట్టి అప్పారావు
అడ్వకేటు, ఏలూరు
ఏలూరు
ది.06-09-2024
సెల్: 8341885888

మహారాజశ్రీ తిరువురు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐ.ఎ.907/2023 ఇన్ ఓ.ఎస్. నెం. 321/2023

బిట్వీన్

దోనేపూడి రత్న కుమారి ...... పిటీషనర్/ వాది

And

చోడవరపు ఉమారాణి ... రెస్పాండెంట్ / ప్రతివాది

టు,

చోడవరపు ఉమారాణి, W/o పాండురంగారావు
హిందూ, ప్రాపర్టీస్, వయస్సు 48 సం.లు.
R/o. మోఖాసానరసన్నపాలెం,
నూజివీడు మండలం, ఏలూరు జిల్లా.

సదరు షెడ్యూలు ప్రాపర్టీ ఎటాచ్మెంట్ కొరకు పిటీషన్ దాఖలు చేయగా శ్రీ కోర్టు వారు ఎటాచ్మెంట్ ఇచ్చియున్నారు. అందునిమిత్తం మీకు శ్రీ కోర్టు వారు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ మీరు తీసుకొనక కాలాయాపన చేయుచున్నందున మీకు నోటీసులు అందజేయు నిమిత్తం పేపర్ పబ్లికేషన్ ద్వారా తెలియజేయమని ది.10-09-2024వ తేదీకి వాయిదావేసియున్నారు. కావున ది.10-09-2024వ తేదీ ఉదయం 10.30 గం.లకు మీరు గానీ మీ తరపు న్యాయవాది ద్వారా గానీ పైన తెలిపిన కోర్టుకు హాజరుపడి మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల మీ పరోక్షమునందు విచారించి తీర్మానించ బడునని ఇందుమూలముగా మీకు తెలియజేయడ మైనది.

తిరువూరు
ది.05-09-2024
ఇట్లు
శ్రీ కోర్టు వారి ఉత్తర్వులను అనుసరించి
వాకదాని లక్ష్మీ నారాయణ, B.L.
అడ్వకేట్, తిరువూరు, ఎన్టీఆర్ జిల్లా
సెల్ నెం : **94400 41135**

మహారాజశ్రీ తిరువురు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

OS.No.321/2023

బిట్వీన్

దోనేపూడి రత్న కుమారి ... వాది

మరియు

చోడవరపు ఉమారాణి ... ప్రతివాది

టు,

చోడవరపు ఉమారాణి, W/o. పాండురంగారావు
హిందూ, ప్రాపర్టీస్, వయస్సు 48 సం.లు.
R/o. మోఖాసానరసన్నపాలెం,
నూజివీడు మండలం, ఏలూరు జిల్లా

పై నంబరు దావా లో ప్రోనోటు బాకీ వసూలు నిమిత్తం మీపై దావా దాఖలు చేసి ఎన్ని పర్యాయములు కోర్టు వారి ద్వారా నోటీసులు పంపిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు నోటీసులు అందజేయు నిమిత్తం పేపర్ పబ్లికేషన్ కొరకు శ్రీ కోర్టు వారు ఆర్డరు వేసియున్నారు. కావున ది.10-09-2024వ తేదీ ఉదయం 10.30 గం.లకు మీరు గానీ మీ తరపు న్యాయవాది ద్వారా గానీ పైన తెలిపిన కోర్టుకు హాజరుపడి మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల దావా మీ పరోక్షమునందు విచారించి తీర్మానించబడునని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.

తిరువూరు
ది. 05-09-2024
ఇట్లు
శ్రీ కోర్టు వారి ఉత్తర్వులను అనుసరించి
వాకదాని లక్ష్మీ నారాయణ, B.L.
అడ్వకేట్, తిరువూరు, ఎన్టీఆర్ జిల్లా
సెల్ నెం : **94400 41135**

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) ఏలూరు వారి కోర్టులో

I.A. No. 326/2024 in O.S. No. 60/2024

బిట్వీన్:

కొండపావులూరి వెంకట శేషచలపతిరావు **-పిటీషనర్/ వాది**

మరియు

శ్రీమతి కోరుకొండ జానకమ్మ, వగైరా **-రెస్పాండెంట్స్/ ప్రతివాదులు**

2వ రెస్పాండెంట్: శ్రీమతి కోరుకొండ కోటేశ్వరి లక్ష్మీ, W/o. లేటు కె.దివ్య అప్పారావురామకృష్ణ, R/o. ఫ్లాట్ నెం. 401, 4వ ఫ్లోర్, శివకేశవ రెసిడెన్సీ, పోలీసు క్వార్టర్స్ వద్ద, అగ్రహారం, ఏలూరు.

పై నెంబరు పిటీషనులో 3వ రెస్పాండెంటు కోరుకొండ లలిత్ సాయి అప్పారావు మరియు 4వ రెస్పాండెంటు కోరుకొండ కార్తీక్ మైనరులు అయినందున వారి తల్లి మరియు నేచ్యురల్ గార్డియన్ అయిన 2వ రెస్పాండెంటు కోరుకొండ కోటేశ్వరి లక్ష్మీని వారికి గార్డియన్‌గా అపాయింట్ చేయమని కోరుచూ దాఖలు చేసిన పిటీషన్‌లో కోర్టు ఉత్తర్వులు ప్రకారం ఈ పబ్లికేషన్ ద్వారా 2వ రెస్పాండెంటుకి నోటీసు అమలు నిమిత్తం **ది. 24-9-2024వ తేదీకి వాయిదా అయి ఉన్నది. సదరు వాయిదా రోజున ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి ఏమైనా ఆక్షేపణలు ఉన్నచో తెలియచేసుకోవలెను. లేనియెడల మీ పరోక్షమందు పిటీషను సంగతులు తీర్మానించెదరు.

కె.కృష్ణమోహన్
అడ్వకేట్, ఏలూరు
ఏలూరు
ది.04-9-2024
సెల్: 9848483757

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) ఏలూరు వారి కోర్టులో

ఓ.యస్. నెం. 60/2024

బిట్వీన్:

కొండపావులూరి వెంకట శేషచలపతిరావు **-వాది**

మరియు

శ్రీమతి కోరుకొండ జానకమ్మ, వగైరా **-ప్రతివాదులు**

పై నెంబరు దావాలో ప్రతివాదులు అయిన 1. కోరుకొండ జానకమ్మ, W/o. లేటు కె.దివ్య అప్పారావు, 2. శ్రీమతి కోరుకొండ కోటేశ్వరి లక్ష్మీ, W/o. లేటు కె.దివ్య అప్పారావు రామకృష్ణ, 3. కోరుకొండ లలిత్ సాయి అప్పారావు, S/o. లేటు కె.దివ్య అప్పారావురామకృష్ణ, 4. కోరుకొండ కార్తీక్, S/o. లేటు కె.దివ్య అప్పారావు రామకృష్ణ.

3, 4 ప్రతివాదులు మైనర్లు అయినందున వారి తరపున వారి తల్లి మరియు నేచ్యురల్ గార్డియన్ అయిన 2వ ప్రతివాది శ్రీమతి కోరుకొండ కోటేశ్వరి లక్ష్మీ, R/o. ఫ్లాట్ నెం. 401, 4వ ఫ్లోర్, శివకేశవ రెసిడెన్సీ, పోలీసు క్వార్టర్స్ వద్ద, అగ్రహారం, ఏలూరుఅను వారలకు దావా సమన్లు అమలు కొరకు **ది. 24-9-2024వ తేదీకి వాయిదా అయి ఉన్నది. సదరు వాయిదా రోజున ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనియెడల మీ పరోక్షమందు దావా సంగతులు తీర్మానించెదరు.

కె.కృష్ణమోహన్
అడ్వకేట్, ఏలూరు
ఏలూరు
ది.04-9-2024
సెల్: 9848483757

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) ఏలూరు వారి కోర్టులో

I.A. No. 328/2024 in O.S. No. 60/2024

బిట్వీన్:

కొండపావులూరి వెంకట శేషచలపతిరావు **-పిటీషనర్/ వాది**

మరియు

శ్రీమతి కోరుకొండ జానకమ్మ, వగైరా **-రెస్పాండెంట్స్/ ప్రతివాదులు**

పై నెంబరు పిటిషన్‌లో రెస్పాండెంట్స్ అయిన 1. కోరుకొండ జానకమ్మ, W/o. లేటు కె.దివ్య అప్పారావు, 2. శ్రీమతి కోరుకొండ కోటేశ్వరి లక్ష్మీ, W/o. లేటు కె.దివ్య అప్పారావు రామకృష్ణ, 3. కోరుకొండ లలిత్ సాయి అప్పారావు, S/o. లేటు కె.దివ్య అప్పారావురామకృష్ణ, 4. కోరుకొండ కార్తీక్, S/o. లేటు కె.దివ్య అప్పారావు రామకృష్ణ.

3, 4 ప్రతివాదులు మైనర్లు అయినందున వారి తరపున వారి తల్లి మరియు నేచ్యురల్ గార్డియన్ అయిన 2వ రెస్పాండెంట్ శ్రీమతి కోరుకొండ కోటేశ్వరి లక్ష్మీ, R/o. ఫ్లాట్‌నెం. 401, 4వ ఫ్లోర్, శివకేశవ రెసిడెన్సీ, పోలీసు క్వార్టర్స్ వద్ద, అగ్రహారం, ఏలూరు అనువారలకు నోటీసులు అమలు కొరకు **ది. 24-9-2024వ తేదీకి వాయిదా అయి ఉన్నది. సదరు వాయిదా రోజున ఉదయం 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని హాజరు అయి ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనియెడల మీ పరోక్షమందు పిటీషను సంగతులు తీర్మానించెదరు.

కె.కృష్ణమోహన్
అడ్వకేట్, ఏలూరు
ఏలూరు
ది.04-9-2024
సెల్: 9848483757

వేలం ప్రకటన

మహారాజశ్రీ నరసాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో

E.P. 80/2018 in O.S. 212/2011

Between:

DHRs: లోకం రాధాకృష్ణ (died) వగైరా
JDRs: దూసనపూడి కొండలనాయుడు, వగైరా

షెడ్యూలు

పశ్చిమగోదావరి జిల్లా, మొగల్తూరు మండలం, మొగల్తూరు సబు రిజిస్ట్రారులో చేరిన శేరేపాలెం గ్రామపంచాయతి శేరేపాలెం గ్రామం ఆర్.ఎస్. నెం. 261/7లో య. 0.74 సెంట్లులో య. 0-51 ట్లులో య. 0-29 ట్లు తోడజప్పు తరువాత JDRs క్రొత్తగా నిర్మించిన డోర్ నెం. 1-23 మెయిన్ గల డాబా యింటితో సహా హద్దులు.

తూర్పు: రోడ్డు. **దక్షిణం:** పడతులు ఆదియ్య గారి భూమి ప్రస్తుతం యినుకొండ శ్రీనివాస్ గారి భూమి. **పడమర:** దూసనపూడి సుబ్బయ్య గారి భూమి. **ఉత్తరం:** పంట బోది అవతల రోడ్డు.

యీ హద్దుల మధ్య య. 0-29 ట్లు భూమి యిందులో క్రొత్తగా నిర్మించిన డోర్ నెం. 1-23 నెంబరు గల డాబా యిల్లు యావత్తు గృహోపకరణములు సహా.

పై షెడ్యూలు దాఖలా ఆస్తిని DHRs యొక్క బాకీ వసూలు నిమిత్తం పై కోర్టు వారు **ది. 23-9-2024 సం॥ తేదీని ఉదయం గం॥ 10.30 ని॥కు** వేలములో కోర్టులో విక్రయించుదురు. కాబట్టి సదరు వేలంలో పురప్రజలు పాల్గొని సదరు ఆస్తిని వేలములో పాడుకొనుటకు కోర్టు వారు యీ పేపరు ప్రకటన ద్వారా తెలియచేయుచున్నారు. యిందుమూలముగా యావన్మందికి తెలియజేయడమైనది.

డి. హెచ్. ఆర్. వాల్యూ: రూ. 2,00,000/-
అమీనా వాల్యూ: రూ. 5,10,000/-

శ్రీ గునిశెట్టి శ్రీనివాసరావు
DHR తరపు అడ్వకేటు
నరసాపురం, సెల్: 95531 26234
నరసాపురం
5-9-2024